నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

సోమవారం 18 డిసెంబర్ 2023 MONDAY, DECEMBER 18, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 8




యాదగిరిగుట్టలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా అమ్మవారికి అర్చకులతో కలిసి హారతి ఇస్తున్న మహిళలు

# ధనుర్మాసోత్సవాలకు శ్రీకారం

## గోదాదేవికి ఆరాధన.. పాశురాల పఠనం

### స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

**యాదగిరిగుట్టలో 30 రోజులు ప్రత్యేక పూజలు**

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. వేద మంత్రాలు పఠిస్తూ అర్చకులు తిరుప్పావై పూజలు నిర్వహించారు. గోదాదేవి రచించిన మొదటి పాశురాలను పఠించారు. ధనుర్మాస విశిష్టత, పాశురాల పరమావధి ప్రాశస్త్యాన్ని భక్తులకు వివరించారు. ఆదివారం, ధనుర్మాసం మొదటి రోజు కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ మాఢవీధులు, క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి.

– యాదగిరిగుట్ట, డిసెంబర్17

8లో..



చౌటుప్పల్‌లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి తదితరులు

# నిరంతరం జనం మధ్యే ఉంటా

## ప్రజా సమస్యలపై తగ్గేదేలేదు

**నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసేలా కృషి**

- బీఆర్ఎస్ కార్యకర్తలు ఆధైర్య పడొద్దు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదాం
- బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

8లో..



హెలిప్యాడ్ ఏర్పాట్లు

## రాష్ట్రపతి పర్యటనకు సిద్ధమవుతున్న హెలిప్యాడ్

ఈ నెల 20న పోచంపల్లికి ద్రౌపది ముర్ము రాక

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ హనుమంతు కె.జెండగే

వివరాలు 8లో...

# పోచంపల్లిలో కల్తీపాల గుట్టు రట్టు



స్వాధీనం చేసుకున్న కల్తీ పాలు

- 350 లీటర్ల కల్తీపాలు స్వాధీనం చేసుకున్న ఎస్ఓటీ పోలీసులు
- కనుముక్కుల, గౌస్ కొండ గ్రామాల్లో పోలీసుల అదుపులోకి ఇద్దరు
- కల్తీ పాల తయారీలో హైడ్రోజన్ పెరాక్సైడ్, డోలోపర్ స్కిమ్డ్ మిల్క్ ప్యాకెట్లు వాడుతున్నట్లు గుర్తింపు

7లో..

# సాగుకు వరం.. గిరి వికాసం

## గిరిజన భూములకు ఉచితంగా నీటి వసతి కల్పన

మధ్య పేజీల్లో..



సంస్థాన్ నారాయణపురం మండలం సీత్యాతండాలో గిరి వికాసం పథకం కింద వేసిన బోరు

- పొలాలకు బోర్లు, విద్యుత్, పంపుసెట్ల సదుపాయం
- ఉపాధి హామీ కింద భూమి అభివృద్ధి పనులు
- పండ్ల మొక్కల సరఫరా.. సాగులో మెళకువలు
- యాదాద్రి జిల్లాలో కొత్తగా 877 ఎకరాల్లో 153 బ్లాక్‌ల గుర్తింపు
- రూ. 1.90 కోట్లు కేటాయించిన ప్రభుత్వం

గిరిజన రైతుల సాగునీటి కష్టాలు తీర్చడానికి ప్రభుత్వం గిరి వికాస పథకాన్ని తీసుకొచ్చింది. మెట్ట పంటలు సాగు చేసు కుంటూ జీవితాలు గడుపుతున్న గిరిజనుల భూముల్లో ఉచితంగా బోరు వేసి కరెంట్, పైప్‌లైన్ సదుపాయం కల్పించడం దీని ఉద్దేశం. ఒకేచోట ఇద్దరుముగ్గురు రైతులకు ఐదెకరాలకు మించి భూమి ఉంటే దీనికి అర్హులు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇప్పటికే అనేక బ్లాక్‌ల్లో సాగునీటి వసతి కల్పించి సాగులోకి తీసుకొచ్చారు. ఈ పథకం ద్వారా జిల్లాలో కొత్తగా 877 ఎకరాల్లో 153 బ్లాక్‌లను గుర్తించారు. దీని కోసం రూ. 1.90 కోట్లు కేటాయించారు. ఈ పథకం కింద మెట్ట భూముల్లో ఉపాధి హామీ పథకం ద్వారా బండ రాళ్లను తొలగించే పనులు చేపడుతున్నారు. పండ్ల మొక్కలను సరఫరా చేస్తున్నారు. సాగులో మెళకువలు అందిస్తున్నారు.

– యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ)